01ATP13F_01ATP13F.qxd 13-11-2024 PM 11:59 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 14 నవంబర్ 2024 పేజీలు : 04

'నాన్న కల' నెరవేరింది.. అంతలోనే ..!!

- ప్రజలు మెచ్చిన ఫ్రెండ్లీ ఐపీఎస్ 'రత్న'ం
- ఆడబిడ్డకు కష్టమొస్తే... అరగంటలో ఉంటా..
- జిల్లా ఎస్పీ వి. రత్నతో 'ప్రభాతవార్త' స్పెషల్ ఇంటర్వ్యూ

అమరవీరుడు చంద్రశేఖర్ మాతృమూర్తితో జిల్లా ఎస్పి

విద్యార్థులకు ఆయుధాలపై అవగాహన కల్పిస్తూ...

పుట్టపర్తి (కలెక్టరేట్), నవంబర్ 13, ప్రభాతవార్త

భగవాన్ శ్రీ సత్యసాయి నడయాడిన నేలపై... ఓ మహిళా ఐపీఎస్ అధికారి చేపట్టిన 'చట్ట' సంస్కరణ చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. వ్యక్తి పరివర్తనతోనే వ్యవస్థలో మార్పు సాధ్యమంటూ విభిన్న కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. బాలికలు, మహిళల భద్రతకు తగిన ప్రణాళికలను అమలు చేస్తున్నారు. గ్రీవెన్స్ లో బాధితుల సమస్యలను సకాలంలో పరిష్కరిస్తున్నారు. అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపుతున్నారు. భారత రాజ్యాంగంపై అపారమైన గౌరవంతో ప్రజా హక్కుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించారు. సైబర్ నేరాలపై అలుపెరగని యుద్ధం చేస్తూ పలువురి ప్రశంసలను అందుకుంటున్నారు జిల్లా ఎస్పి వి.రత్న. ఈ సందర్భంగా ఎస్పితో ప్రభాతవార్త సంప్రదించగా పలు విషయాలను వెల్లడించారు. అవి పాఠకుల కోసం.

జిల్లా ఎస్పి వి.రత్న

ప్రశ్న: మీ బాల్యం, కుటుంబ నేపథ్యం గురించి చెప్పండి? స్టూడెంట్ లైఫ్ లో మీకు స్ఫూర్తినిచ్చిన సందర్భం ఏదైనా ఉందా?

జవాబు : మాది విజయవాడ. సామాన్య కుటుంబం. అమ్మ చిన్నమ్మ, నాన్న నాగేంద్రరావు. నేను ఎంఏ, ఎంఫిల్, బీఈడీ చేశాను. పదవ తరగతి దాకా విజయవాడలోనే చదివాను. ఇంటర్, డిగ్రీ స్టెల్లా కాలేజీలోనూ, బిఈడీ రాజమండ్రిలో పూర్తి చేశాను. ఊహ తెలిసినప్పటి నుంచి తెలుగు సబ్జెక్ట్ అంటే నాకు ఇష్టం. పుస్తకాలు బాగా చదువుతాను. ఆడపిల్లలు సహజంగా బంగారు నగలను ఇష్టపడతారు. కానీ నాకు బంగారు భవిష్యత్తును అందించే పుస్తకాలంటేనే ప్రాణం. తెలుగు సాహిత్యం, శాస్త్రీయ, సామాజిక, వ్యక్తిత్వ వికాస పుస్తకాలను ఎక్కువగా చదువుతాను. స్టెల్లా కాలేజీలో మా మేడం నాకు తెలుగులో 50కి 50 మార్కులు వేసేవారు. ఒక్క వ్యాకరణ దోషం కూడా లేకుండా రాసినందుకు పూర్తి మార్కులు వేశానని ఒకసారి ఆమె క్లాసులో అందరితో చెప్పారు. ఆ క్షణం నాకు.. స్ఫూర్తిదాయకంగా అనిపించింది. ఓల్గా స్వేచ్ఛ, అసమర్థుని జీవిత యాత్ర, అమృతం కురిసిన రాత్రి, శ్రీ శ్రీ మహాప్రస్థానం, చివరకు మిగిలేది.. ఇలా ఎన్నో అపురూపమైన పుస్తకాలు చదివాను. నాలో సామాజిక చైతన్యం నింపింది పుస్తకాలు, మహిళల జీవితాలు, నాన్న చెప్పిన ధైర్య వచనాలే.

ప్రశ్న: నాన్న మిమ్మల్ని ఎలాంటి ఆశయాలతో పెంచారు? ఆయన స్ఫూర్తి ఏ మేరకు ఉంది?

జవాబు : ఊహ తెలిసినప్పటి నుంచి నా ఆరాధ్య దైవం, జీవిత గురువు నాన్నే. ఎందుకంటే.. నన్ను ఆయన ఆడపిల్లలా పెంచలేదు. మిగిలిన ఇద్దరు కొడుకులతో సమానంగా పెంచారు. క్రమశిక్షణ, దేశభక్తి భావాలను నింపారు. నాన్న ఎక్స్ సర్వీస్ మెన్. అందుకే నన్ను పోలీసు ఆఫీసర్ గా చూడాలనేది ఆయన కల. మొదట్లో నేను టీచరుగా, ఏసీటీవోగా పనిచేశాను. మా పెదనాన్న కూడా బ్రిటిష్ ఆర్మీలో పని చేశారు. కొప్పల్ జవహర్ నవోదయ విద్యాలయంలో ఇంగ్లీష్, సోషల్ స్టడీస్ బోధించాను. అప్పట్లో విద్యార్థులకు బోధన... ఇప్పుడు వ్యక్తుల్లో సామాజిక పరివర్తన.. వృత్తిపరంగా నాకెంతో సంతృప్తిని ఇచ్చాయి. నా జీవితంలో చాలా బాధ కలిగించే సంఘటన నాన్న మరణం. నన్ను పోలీస్ ఆఫీసర్ ను చేయాలని తాను ఎంతో తపించారు. శ్రమించారు. తీరా నేను ఖాకీ యూనిఫామ్ వేసుకోవడానికి సరిగ్గా ఒక వారం ముందే నాన్న మమ్మల్ని వదిలి వెళ్ళిపోయారు.

ప్రశ్న: 'ఎస్పీగా ఉన్నా... మీరు నిత్య విద్యార్థి' అని విన్నాం. ఇంకా ఏఏ కోర్సులు చదువుతున్నారు?

జవాబు : అవును..సాంకేతిక, విజ్ఞాన రంగాల్లో మారుతున్న పరిణామాలను అధ్యయనం చేసేందుకు నేను కొన్ని కోర్సులు చదివాను. హ్యూమన్ రైట్స్ పై ఇగ్నో యూనివర్సిటీ నుంచి సర్టిఫికెట్ కోర్సు చేసి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాను. మహిళలపై లైంగిక వేధింపుల నిరోధంపై ఇంటర్ పోల్స్ సిబిఐ సర్టిఫికెట్ కోర్సు చేశాను. ప్రస్తుతం సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన పెంచుకునేందుకు ఆన్లైన్ కోర్సు చేస్తున్నాను.

ప్రశ్న: జిల్లాలో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఏఏ రకాల నేరాలను గుర్తించారు? వీటి నియంత్రణకు మీ కార్యాచరణ ఏంటి?

జవాబు : జిల్లాలో ప్రధానంగా లిక్కర్, గంజాయి, ఇసుక అక్రమ రవాణా, సైబర్ నేరాలు, మట్కా, దొంగతనాలను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నాం. జిల్లా పరిధిలో మొత్తం 17 సరిహద్దు పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. మడకశిర, హిందూపురం, కదిరి ప్రాంతాల్లో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారిపై గట్టి నిఘా పెట్టాం. అడ్వాన్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని నేర పరిశోధనలో కీలకంగా ఉపయోగించుకుంటున్నాం. జిల్లాను ఐదు సబ్ కంట్రోల్ పోలీస్ విభాగాలుగా విభజించాం. కదిరిలో సామాజిక పరివర్తన కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నాం. జిల్లాకు ఒక సైబర్ పోలీస్ స్టేషన్ రాబోతోంది. పుట్టపర్తిలో ట్రాఫిక్ సమస్యతో పాటు దేశ, విదేశీ భక్తుల వీసా వంటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. సంఘవిద్రోహక శక్తులను జిల్లా నుంచే బహిష్కరిస్తాం. 300 మంది రౌడీ షీటర్ల జాబితాను తయారు చేశాం. నేరాలను నియంత్రించేందుకు ప్రజల సహకారం కూడా చాలా అవసరం.

ప్రశ్న: కేవలం 48 గంటలలోపే అత్యాచార ఘటన నిందితులను అరెస్టు చేసి సీఎం, హోం మంత్రి, డీజీపీచే ప్రశంసలు అందుకున్నారు కదా? ఇలాంటి కీలక కేసులను ఎలా ఛేదించారు?

జవాబు : అవును.. అత్యాచార ఘటన చాలా దురదృష్టకరం. అందుకే పోలీసు శాఖ పక్షాన వేగంగా స్పందించాం. సామాజిక పరివర్తన కోసం పౌర హక్కుల దినోత్సవ సభలు నిర్వహించాం. అత్తా కోడళ్లపై అత్యాచారానికి పాల్పడ్డ నిందితులను 48 గంటల్లోనే అరెస్టు చేయడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, హోం మంత్రి అనిత, డీజీపీ ద్వారకా తిరుమల రావు జిల్లా పోలీసు శాఖ పనితీరును అభినందించారు. దీంతో నేను, మా సిబ్బంది మరింత స్ఫూర్తి పొందాం.

ప్రశ్న: గ్రీవెన్స్ లో బాధితులకు నిజంగా న్యాయం జరుగుతోందా? సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా చాలామంది సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. ఫిర్యాదులను నేను, మా సిబ్బంది స్వయంగా పరిశీలిస్తున్నాం. సత్వరమే బాధితులకు న్యాయం జరిగేలా చూస్తున్నాం. ఆస్తి తగాదాలు, బాలికలు, మహిళలపై వేధింపులు, సైబర్ మోసాలు, ఆన్లైన్ నకిలీ పత్రాలు, భౌతిక దాడుల వంటి నేరాలపై వేగంగా స్పందిస్తున్నాం. ఆడబిడ్డలకు కష్టం వస్తే, అరగంటలో చేరుకుని ఆపన్న హస్తం అందిస్తాం.

ప్రశ్న: 'ఆపరేషన్ స్వేచ్ఛ' ముఖ్య ఉద్దేశం ఏంటి ?

జవాబు : బాల కార్మికులు, బాలికలు, మహిళలు, దివ్యాంగులు, వృద్ధుల పట్ల మానవీయ కోణంలో స్పందిస్తున్నాం. 'ఆపరేషన్ స్వేచ్ఛ' పేరుతో కదిరిలో చైతన్యవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించాం. బాల కార్మికులను బడిలో చేర్పించేలా తగిన చర్యలు చేపట్టాం. బాల్య వివాహాలను అడ్డుకొని తల్లిదండ్రుల్లో అవగాహన పెంపొందిస్తున్నాం. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఖాకీల త్యాగాలు కళ్ళకు కట్టేలా పలు కార్యక్రమాలను చేపట్టాం. పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా 'మేమున్నాం' అంటూ భరోసా ఇచ్చాం. జిల్లాను నేర రహిత జిల్లాగా మార్చాలన్నదే నా ప్రగాఢ సంకల్పం. అందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరం. నేరాల నియంత్రణలో పోలీసు శాఖకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు.

శ్రీ సత్య సాయిబాబ జయంతి వేడుకలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

- ఆహ్వానించిన సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్..పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

పుట్టపర్తిలో నవంబర్ 23న జరిగే భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలకు ప్రత్యేకంగా ప్రభుత్వం తరఫున హాజరుకావాలని సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ స్థానిక పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడునీ ఆహ్వానించారు. అమరావతి లోని ముఖ్యమంత్రి ప్రత్యేక ఛాంబర్ లో బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తోపాటు పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పుట్టపర్తి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లతో కలిసి ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా కలిసి ఈ నవంబర్ 23 న జరిగే జన్మదిన వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరుకావాలని ఈ సందర్భంగా వారు ఆహ్వానం పలికారు. ఈనెల 22 వరకు అసెంబ్లీ సమావేశాలు ఉన్నాయని వచ్చే 2025 లో నవంబర్ మాసంలో జరిగే సత్యసాయి శతాబ్ది జన్మదిన వేడుకలను ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర పండుగలా గుర్తించి నిర్వహిస్తామని ఆ కార్యక్రమానికి పుట్టపర్తికి తప్పకుండా హాజరవుతానని సత్యసాయి ట్రస్ట్ సభ్యులు రత్నాకర్ ,మంత్రి సత్యకుమార్ ,స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అందుకు ప్రభుత్వం తరఫున తగిన ఏర్పాట్లు చేసే విధంగా జిల్లా యంత్రాంగంతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని సత్యసాయి ట్రస్టు సభ్యులకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అనంతరం మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి సత్య సాయి బాబా జన్మదిన వేడుకలకు హాజరుకావాలని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యులు ఆర్జే రత్నాకర్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానం పలికారు తప్పకుండా ప్రభుత్వం తరఫున సత్యసాయి 100 వ జన్మదిన వేడుకలను నిర్వహించే విధంగా చూస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

సీఎం చంద్రబాబును ఆహ్వానిస్తున్న దృశ్యం

ప్రభుత్వ పథకాల లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలి

- అర్హత కలిగిన పేదవారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద లబ్ది చేకూర్చాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 13 ప్రభాతవార్త

వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన మెగా బ్యాంక్ లోన్ మేళా-2024 బ్యాంకు రుణ వితరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన పేదవారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద లబ్ది చేకూర్చాలన్నారు. కొత్తగా ఏదైనా పథకం మొదలు పెడుతుంటే భూమి, డబ్బు వుండి వ్యాపారం పెంచుకోవాలనుకుంటున్న వారి వద్దకు వెళ్లి బ్యాంకర్లు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలా కాకుండా పేదలకు, ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు, రైతులకు వారి కాళ్ల మీద వాళ్లు నిలబడేలా వారికి కావాల్సిన ఆర్థిక సహాయం పొందాలంటే ఎన్నో సవాళ్లను ఎదుర్కొ ంటారని తమకు ఫీడ్ బ్యాక్ వచ్చిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై బ్యాంకర్లు, జిల్లా అధికారులు లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు. లబ్దిదారులు నేరుగా బ్యాంకులకు రావాలని, మేనేజర్లతో మాట్లాడాలని, ఎలాంటి భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఇందులో వున్న అపోహలు, భయం, గందరగోళం దూరం చేయాలని మెగా బ్యాంక్ లోన్ మేళా నిర్వహించినట్ల తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని, ఆయా పథకాల కింద ఎక్కువ మంది లబ్దిదారులు లబ్ది పొందారని, ఎక్కడ డిమాండ్ వున్న కొన్ని పథకాలు లక్ష్యాన్ని మరింత పెంచుకుని క్షేత్రస్థాయిలో గ్రామస్థాయి అధికారులు లబ్దిదారులను వెతికి ఎక్కువ మందికి లబ్ది చేకూర్చాలన్నారు. ఉద్యోగానికి సేవకు ఎంతో తేడా వుందని ప్రతి అధికారులు, బ్యాంకర్లు ఎంత వరకు ప్రజలకు సేవ చేస్తున్నారో చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి సహాయం చేయాలని, ఇది మంచి అవకాశమన్నారు. అనంతరం వివిధ పథకాలకు సంబంధించి రుణ వితరణ పత్రాలను లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం నర్సింగరావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జిఎం శ్రీధర్, ఉద్యానశాఖ డిడి నరసింహారావు, చేనేతజౌళిశాఖ ఏడి శ్రీనివాసరెడ్డి, డిఆర్‌డిఎ పిడి ఈశ్వరయ్య, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, బ్యాంకర్లు, పారిశ్రామికవేత్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

అపార్ కార్డుల జనరేషన్ వేగవంతంగా పూర్తి చేయండి

- పిజిఆర్ఎస్ అర్జీలను త్వరితగతిన పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్

పుట్టపర్తి, నవంబర్ 13, ప్రభాతవార్త

అన్ని వివరాలు సక్రమంగా ఉన్న విద్యార్థుల వివరాలను వెంటనే నమోదు చేసిన అపార్ కార్డుల జనరేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో కలిసి ఆర్డీవోలు, తాసిల్దార్ ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంఈఓలతో అపార్ విధి విధానాలపై కలెక్టర్ పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేవలం విద్యార్థుల కోసం ఈ అపార్ గుర్తింపు కార్డులను జారీ చేయవలసి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. వివిధ కారణాలవల్ల రిజిస్ట్రేషన్ కానీ వాటిని కేటగిరీ వారీగా విభజించి పూర్తి చేసుకోవాల్సి ఉంటుందన్నారు. పుట్టిన తేదీ నందు మార్పులు చేయడానికి సంబంధిత తాసిల్దార్, పంచాయతీ సెక్రెటరీ ధ్రువీకరణ పత్రాలు అవసరం ఉన్నందున కేవలం చిన్నచిన్న మార్పులు , విద్యార్థి పేరు మార్పు విషయమై సంబంధిత ప్రధానో పాధ్యాయుల ధ్రువీకరణ పత్రాన్ని జోడించి ఆన్లైన్ చేయాలన్నారు. అలాగే అడ్మిషన్ రిజిస్టర్ లో కూడా పాఠశాల డైరెక్టర్ వారి ఉత్తర్ల మేరకు మార్పు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మొత్తం 2,6 7 ,0 8 2 మంది విద్యార్థులు కాగా ఇందులో 1,4 9,7 70 మంది విద్యార్థులకు (56.19 / శాతం) అపార్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని 1,17, 312 మంది విద్యార్థులకు (44/ శాతం) ఐడి జారీ చేయవలసి ఉన్నదని, జూనియర్ కాలేజీలో నందు చదువుతున్న విద్యార్థులకు చాలా తక్కువగా జనరేషన్ జరిగిందని(16.08/) ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 109 ఆధార్ కేంద్రాలు ఉండగా ఇందులో సాంకేతిక కారణాల వల్ల ప్రస్తుతం 63 ఆధార్ కేంద్రాలు పనిచేస్తున్నాయని అందువల్ల ఆధార్ కేంద్రాలను తగినంతగా పెంచుకొని వాటిని ఆయా పాఠశాలలో కాలేజీల కు (ట్యాగింగ్)అనుసంధానం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా ఆర్డీవోలు, తాసిల్దారు, ఎంపీడీవోలు ,విద్యాశాఖ అధికారులు , గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగ సిబ్బంది కూడా సమన్వయం చేసుకొని పురోగతి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లాకలెక్టర్ టి.ఎస్.చేతన్

పిజిఆర్ఎస్ అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరించాలి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించే అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ టి.ఎస్. చేతన్ అధికారులను ఆదేశించారు. అపార్ ప్రక్రియ పై సమీక్షించిన అనంతరం జిల్లా కలెక్టర్ పి. జి. ఆర్. ఎస్. పరిష్కార చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీ దారులు విన్నవించే సమస్యలపై సంబంధిత శాఖ అధికారులు దృష్టిని సారించాలని పెండింగ్, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామసభల్లో స్వీకరించే అర్జీలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని రెవెన్యూ శాఖకు సంబంధించి తాసిల్దార్ లు లాగిన్ చేయాలని ఎంపీడీవో, హౌసింగ్ తదితర అర్జీలను సంబంధిత శాఖలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, విద్యాశాఖ అధికారి కృష్ణప్ప, డి ఐ ఈ ఓ రఘునాథ్ రెడ్డి, ఎంఈఓలు జయచంద్ర, ఆనంద్ బాబు సంపూర్ణ, డిపిఓ సమత, గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కనకదాస జయంత్యోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, హాజరైన అధికారులు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 13 ప్రభాతవార్త

సెయింట్ కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కమార్ ఆదేశించారు. బుధవారం నగరంలోని కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో ఈ నెల 18న జరిగే సెయింట్ కనకదాస జయంతి సందర్భంగా సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సెయింట్ కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా ఈ నెల 18న జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత పాల్గొంటారన్నారు. ఈ వేడుకలను గుత్తి రోడ్డులోని కెటిఆర్ కన్వెన్షన్‌హాల్‌లో జరుగుతుందని ఈ కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాటున్ల చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతపురంలోని గుత్తి రోడ్డు సర్కిల్‌లో వున్న కనకదాసు విగ్రహం ప్రాంగణంలో శానిటైజేషన్ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను, విద్యుత్ అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి రమణమూర్తి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, డిటిడబ్ల్యుఒ రామాంజినేయులు, డిఆర్‌డిఎ పిడి ఈశ్వరయ్య, అనంతపురం అర్బన్ తహశీల్దార్ హరికుమార్, జిల్లా పరిషత్ సిఇఒ వెంకటసుబ్బయ్య, మున్సిపల్ కమీషనర్ నాగరాజు, డిఐపిఆర్ఒ గురుస్వామిశెట్టి, డిసిఒ అరుణకుమారి, విద్యుత్‌శాఖ, ఆర్‌అండ్‌బి అధికారులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

సాగునీటి కోసం తండ్రి కొడుకుల పోరాటం

- రాజధానిలో ఎమ్మెల్యే జె.సి అశ్మత్‌రెడ్డి విశ్వప్రయత్నం - హెచ్ఎల్‌సి కాలువల్లో పూడికతీత పనుల్లో జె.సి ప్రభాకర్‌రెడ్డి

మంత్రి రామానాయుడును సచివాలయంలో కలిసిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

తాడిపత్రి నియోజకవర్గానికి సాగునీరు అందించేందుకు మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆయన తనయుడు తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిలు పోరాటమే చేస్తున్నారని చెప్పవచ్చు. గత సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో చివరి ఆయకట్టు వరకు సాగు, తాగునీరు అందిస్తామని ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు రాజధాని కేంద్రంగా సచివాలయంలో నీటిపారుదల శాఖామంత్రి నిమ్మల రామానాయుడుతో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి మంతనాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి మంత్రితో మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పెండేకల్లు రిజర్వాయర్ దిగువు వున్న పూర్తి కాని కాలువలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. ఈ కాలువలు పూర్తయితే పెండేకల్లు మొదలుకుని తాడిపత్రి మండలంలోని బోడాయిపల్లి గ్రామం వరకు సాగునీరు అందించవచ్చని మంత్రికి వివరించారు. మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందిస్తూ వాటికి వున్న అడ్డంకులను తొలగి ంచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇదిలా వుండగా తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి బుధవారం సౌత్‌కెనాల్‌కు నీరు వచ్చే తుంపెర వద్ద టిడిపి నాయకులు, అనుచరులతో కలిసి పర్యటించి అక్కడ నీటి ప్రవాహానికి అడ్డుగా వున్నటువంటి ముళ్లపొదలు, పూడిక తీసే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సౌత్ కెనాల్ వల్ల పుట్లూరు, కోమటికుంట్ల, గరుగుచింతలపల్లి, బొప్పేపల్లి చెరువులకు సాగునీరు అందించేందుకు స్వయంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి రంగంలోకి దిగడంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

సౌత్ కెనాల్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

జోలెపట్టి రైతుల వద్దకు వెళ్లి హెచ్ఎల్‌సి కాలువ మరమ్మత్తు పనులు చేపడతా

అనంతపురం, నవంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

జోల బట్టి రైతుల వద్దకు వెళ్లి నిధులు సమీకరించి హెచ్ఎల్‌సి కాలువ మరమ్మత్తు పనులు చేపడుతానని టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. చిన్నచిన్న పనులకు కూడా ప్రభుత్వంపై ఆధారపడకుండా రైతులు, గ్రామ ప్రజలు ఎక్కడికి అక్కడ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మరమ్మత్తు పనులు చేసుకోవాల్సిన అవసరం ఎ ంతైనా ఉందని అందరూ ప్రభుత్వం అంటే ఎలా అని ఆయన రైతులను ప్రశ్నించారు. అనంతపురంజిల్లా నార్పల మండలం తుంపెర గ్రామం వద్ద హెచ్ఎల్‌సి కాలువ డీప్ కట్‌ను బుధవారం తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. సెట్టర్స్ సరిగా లేకపోవడం, కాలువలు గండి పడటాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. సాగు, త

ప్రతిపాదనల మేరకే పనులు చేయాలి

ప్రజా ప్రతినిధులకు సూచనలిస్తున్న సిటిఓ రామచంద్ర.

డి.హీరేహాళ్, నవంబర్ 13 ప్రభాతవార్త: పంచాయితీ పరిధిలోని గ్రామసభ మేరకు ఎంపిక చేసి తీర్మానం చేసిన అభివృద్ధి పనులను మాత్రమే చేయాల్సి ఉంటుందని సిటిఓ రామచంద్ర, పంచాయితీ కార్యదర్శి కృష్ణయ్య శిక్షణా తరగతిలో సర్పంచులకు, ఎంపిటిసిలకు అవగాహన పరించారు. బుధవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ దాస్‌నాయక్ ఆధ్వర్యంలో సర్పంచులు, ఎంపిటిసిలకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో జిపిడిపి ప్రోటాల్‌ను అనుసరించి అభివృద్ధి పనులు చేపట్టాల్సిన విషయాలను వివరించారు. ఈ నేపథ్యంలో 16వ ఆర్థిక సంఘం నిధులు ప్రభుత్వం నిర్ణయించిన అభివృద్ధి పనులకు మానరతమే వెచ్చించాల్సి ఉంటుందని, గ్రామసభలో ఎంపిక చేసి పంపిన తీర్మానం మేరకు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరుగుతుందని అందుకు సంబంధించిన విధివిధానాలను ఆయన వివరించారు. గ్రామ పంచాయితీలో ప్రజా ప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శి సిబ్బంది ప్రజలతో సమావేశమై చర్చించి అభివృద్ధి పనులను ఎంపిక చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పనులు ఎంపిక ఎలా చేయాలన్న విషయాలపై ఆయన సూచనలు చేశారు. పీసీసీ జిపిడిపి ప్రోటాల్ సూచనల మేరకు అవసరమైన పనులు గుర్తింపు, నిధుల ఎలా సమకూర్చుకోవాలన్న గుర్తింపు, ఎంపిక చేసిన అభివృద్ధి పనుల్లో నిధులు మందుగా దేనికి ప్రాధాన్యత ఇవ్వాలన్నది, అప్రూవ్ ప్లానింగ్ వీటిని అనుసరిస్తూ ఈ గ్రామ స్వరాజ్‌ను పాటిస్తూ పనులు చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ముందుగా అభివృద్ధి ప్రణాళిక ఆదారంగా గ్రామ పంచాయితీల్లో సాంకేతిక పరంగా ఎంపిక చేసి ప్రతిపాదించిన మేరకు ప్రభుత్వం ఆదేశించిన వివిధ అభివృద్ధి పనులకు మాత్రమే నిధులు వెచ్చించాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరం నుండి సర్పంచులు, పంచాయితీల ఖాతాల్లో నిధులు ఉన్నాయని, ఇష్టానుసారం వెచ్చించడానికి వీలులేదని, నిబంధనలను బేఖాతారు చేసి ఆర్థిక సంఘం నిధులు ఉపయోగిస్తే చట్టపదమైన చర్యలు ఎదుర్కొవాల్సి ఉంటుందని వారు సర్పంచులకు సూచించారు. అంతేకాకుండా ఒకసారి గ్రామ సభలో తీర్మానించిన పనులను మార్పు చేయడానికి వీలుండదని, ఈ విషయాన్ని ప్రజా ప్రతినిధులు దృష్టిలో ఉంచుకొని పనులు ఎంపిక ప్రతిపాదన చేయాల్సి ఉంటుందని వారు తెలిపారు. సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు సిబ్బందికి సూచనలుఇచ్చి వారికి మద్దతుగా నిలిచి పంచాయితీ పరిధిలో ఇంటి పన్నులు తప్పక వసూలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆపన్నులతో వీధిదీపాలు తదితరలాంటివాటికి వీటిని వెచ్చించాల్సిన అవసరం ఉందని వారు శిక్షణా తగరగతిలో సర్పంచులకు చెప్పారు. ఈ శిక్షణా తరగతికి సర్పంచులు, ఎంపిటిసిలు తక్కువ సంఖ్యలో హాజరు కాగా అధిక సంఖ్యలో ప్రజా ప్రతినిధులు శిక్షణా తగతికి గుమ్మా కొట్టారు.

శిక్షణా తరగతులకు హాజరైన ప్రజా ప్రతినిధులు.

ఆంజినేయస్వామి సేవలో వైకాపా నాయకులు

డి.హీరేహాళ్, నవంబర్ 13 ప్రభాతవార్త: వైకాపా మండల కన్వీనర్ వన్నూరు స్వామి ఆధ్వర్యంలో మండల వైకాపా నాయకులు ఆంజినేయస్వామి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేయించారు. బుధవారం డి.హీరేహాళ్ మండలంలోని మలపనగుడి గ్రామ వైకాపా నాయకులు గవిసిద్ద, గోవర్ధన తదితరుల ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన ఆంజినేయస్వామి దేవస్థానం ధ్వజస్థంభం ప్రతిష్టాపన, స్వామివారి గోపురం కలశ స్థాపన, బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారికి వారు ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు తీర్చుకొని స్వామివారి ఆశీస్సులు పొందారు. స్వామివారి పూజల అనంతరం గ్రామ వైసీపీ కుటుంబ సభ్యులు బోయ రాజు, బోయ దుర్గేష్, మారన్న, వన్నూరప్ప వారి నూతన గృహప్రవేశాల కార్యక్రమంలో పాల్గొని వారి అతిథ్యం పొందారు. ఈ కార్యక్రమంలో రవిగౌడ, రాఘవేంద్ర, దేవన్న, సిద్దయ్య, సుగులప్ప, మారేష్, బెస్త తిప్పేస్వామి, వన్నూరుస్వామి, ఆంజినేయ, నారాయణ, బోయ తిప్పేస్వామి, బోయ సన్నహనుమంత, హెచ్.తిప్పేస్వామి, హులుగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజినేయస్వామికి పూజలు జరిపిస్తున్న వైకాపా నాయకులు

పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

రాయదుర్గం, నవంబర్ 13 ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలో బుదవారం జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. అంధ్రప్రదేశ్ నైపుణ్యా అభివృద్ధి సంస్థ సీడాప్ చైర్‌పర్సన్ ధీపక్ రెడ్డి అధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించామన్నారు.ఈ జాబ్ మేళాలో ఐ ఐ ఎల్ఎఫ్ వినూత్న ఫర్టిలైజర్ తోపాటు మారో4 కంపెనీలయాజమనులు వచ్చారన్నారు.ఈ జాబ్‌మేళా కార్యక్రమానికి 60 మంది అభ్యర్థులు హాజరుకాగ అందులో 32 మంది వివిద ఉద్యోగలకు ఎంపికయ్యారన్నోరు.ఈ కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ప్రతాప్‌రెడ్డి, మెకానికల్ హెచ్ఓడి సోమ్లానాయక్,కోఆర్డినేటర్ రాము, తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన వారితో కంపెనీల యాజమానులు.

వార్త కథనానికి స్పందన

కళ్యాణదుర్గం రూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త: కళ్యాణదుర్గం నుండి కంబదూరు వెళ్లే ప్రధాన రహదారి గుంతలు ఏర్పడ్డాయి అనే కథనం తెలుగు జాతీయ దినపత్రికలో వార్తలో నవంబర్ 6వ తేదీ ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన అధికారులు బుధవారం రహదారికి గుంతలకు మట్టి వేయించి రోడ్డుకు మరమ్మతులు చేయడం ప్రారంభించారు. రహదారి మరమ్మతులు చేయడం ప్రారంభించడంతో వాహనచోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గుంతలకు మరమ్మత్తులు చేస్తున్న దృశ్యం

నేడు సర్వసభ్య సమావేశం

విడపనకల్లు, నవంబర్ 13 ప్రభాతవార్త స్థానిక మండల ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ షకీలాబేగం తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకొకసారి జరిగే సర్వసభ్య సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ మండల సర్వసభ్య సమావేశానికి సర్పంచులు, ఎంపిటిసిలు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు తప్పకుండా హాజరుకావాలన్నారు. అదేవిధంగా మండల స్థాయి అధికారులు తమ నివేదికలతో సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని ఎంపిడిఒ తెలియచేశారు.

ఒకటవ వార్డులో టిడిపి సభ్యత్వ నమోదు

సభ్యత్వ నమోదులో పాల్గొన్న అంజనప్ప

హిందూపురం టౌన్ నవంబర్ 13 ప్రభాతవార్త హిందూపురం మున్సిపాలిటీ ఒకటవ వార్డు కొల్లకుంటలో బుధవారం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వడ్డే అంజనప్ప ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని పొందారు అనంతరం అంజనప్ప మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాదు దేశంలోని అత్యంత శక్తివంతమైన పార్టీగా తెలుగుదేశం పార్టీ ఉందని తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని అన్నారు

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

హిందూపురం నవంబర్ 13 ప్రభాతవార్త 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నేటి నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ శాఖ అధికారి శ్రీధర్ తెలిపారు మొదటి రోజు 14వ తేదీ బాలల దినోత్సవం 15న పుస్తక ప్రదర్శన 16 తేదీన గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్పందించుకోవడం 17న కవి సమ్మేళనం 18న పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖన పోటీలు 19న మహిళా దినోత్సవం 20వ తేదీన డిజిటల్ గ్రంథాలయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు

తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం

డి.హీరేహాళ్, నవంబర్ 13 ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమావేశం ఏర్పాటు చేసి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. బుధవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న జూనియర్‌కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థుల తల్లిదండ్రులకు సమావేశం ఏర్పాటు చేసి ఆపారు, ఐడి, ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవడం, పరీక్షల ఫీజు కట్టుకోవడం లాంటి అంశాల పై పూర్తి సమాచారంతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ స్టడీ అవర్స్ పెట్టుకోవడం పై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి అందుకు తల్లిదండ్రులు సహకరించి తమను పిల్లలను క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చేలా చేడాల్సిన బాధ్యత తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో సిబ్బంది కె.గంగాధర, రామాంజినేయులు, వన్నూరుస్వామి, సావితమ్మ, మీనాక్షి పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు అవగాహన పరుస్తున్న ప్రిన్సిపాల్ రాజగోపాల్.

ఆంజినేయస్వామి ఉత్సవాల్లో కాలవ భరత్

డి.హీరేహాళ్, నవంబర్ 13 ప్రభాతవార్త: రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్, రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు, మండల తెదేపా కన్వీనర్ హనుమంతరెడ్డి, ఎంపిటిసి గంగాధర, తెదేపా తమ్ముళ్లతో కలిసి ఆంజినేయస్వామి ఉత్సవాల్లో పాల్గొన్నారు. బుధవారం డి.హీరేహాళ్ మండలం మలపనగుడి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజినేయ స్వామి దేవాలయం గోపురంకు కలశ స్థాపన, స్వామివారి ఆలయం ముందు ధ్వజస్తంభ ఏర్పాటు, గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామసర్పంచ్ రుద్రేశ్, తెదేపా నాయకులు హనుమయ్య, దుర్గయ్య తదితరుల ఆహ్వానం మేరకు తెలుగు తమ్ముళ్లు శ్రీరాములు, మహాబలి, మండల తెదేపా నాయకులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆంజినేయస్వామి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా తమ్ముళ్లు

ప్రమాదాల నివారణపై ఎస్సై అవగాహన

గ్రామసభ నిర్వహించి అవగాహన కల్పిస్తున్న ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి.

డి.హీరేహాళ్, నవంబర్ 13 ప్రభాతవార్త: తగిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమా దాలు నివారించి జీవితాలు బుగ్గిపాలు కాకుండా కాపాడుకో వడం తమ చేతుల్లో నే ఉందని ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించారు. బుధవారం రాత్రి డి.హీరేహాళ్ మండలంలోని హొసగుడ్డం గ్రామంలో ఆయన తన సిబ్బందితో కలిసి గ్రామ ప్రజలతో గ్రామసభ నిర్వహించి రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్ తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించి పలు జాగ్రత్తలు తెలియజేశారు. యువత రాత్రి సమయాల్లో మధ్యం సేవించి అజాగ్రత్తగా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురికావద్దని ఆయన పిలుపునిచ్చారు. తల్లిండ్రులు తమ పిల్లల పట్లజాగ్రత్తలు తీసకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, తమ పిల్లలు ఏం చేస్తున్నారు, ఎక్కడికి వెళ్తున్నారు అన్న అంశంపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

57వ జాతీయ గ్రంథాలయ వార్సోవాల కరపత్రాలు ఆవిష్కరణ

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త: పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీవరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహింన్తున్నట్లు గ్రంథాలయ అధికారి హెచ్.శ్రీనివాసులు తెలిపారు. బుధవారం శాఖ గ్రంథాలయంలో వారోత్సవ గోడపత్రాలను జడ్పిహైస్కూల్ (బాలికల), సరస్వతి విద్యామందిరం ఉపాద్యాయులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు వనజ, తిరుమలరావు మరియు ఉపాద్యాయులు మంజుల, లీలావతి, విఎస్ మూర్తి, శైలజ, గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు, గ్రంథాలయ సిబ్బంది ఉమా మహేశ్వరి, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న అధికారులు

స్వామీ వివేకానందస్వామి స్ఫూర్తితో లక్ష్యసాధనలో విద్యార్థులు కృషి చేయాలి

కళ్యాణదుర్గం, నవంబర్ 23 ప్రభాతవార్త స్వామీ వివేకానంద స్ఫూర్తితో గమ్యం చేరేవరకూ విశ్రమించవద్దు అనే నినాదంతో విద్యార్థులు లక్ష్యసాధనలో అలుపెరగని కృషి చేయాలని, అపుడే అనుకున్న గమ్యాన్ని చేరుకుంటారని స్వామీ అర్చనానంద పేర్కొన్నారు. బుధవారం స్థానిక శ్రీ విరక్తిగవిమఠం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఆంగ్లశాఖ సంయుక్త అధ్వర్యంలో ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అర్చనానందస్వామి మాట్లాడుతూ సుఖ,దుఃఖాలను సమానంగా స్వీకరించాలని, స్వార్థ చింతన లేకుంటే ఘనకార్యాలను సాధించవచ్చన్నారు. ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సంస్కారాన్ని పెంపొందించుకోవాలన్నారు. తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు.రవిశంకర్ మాట్లాడుతూ జీవిత గమ్యాలను నిర్దేశించుకుని సాధన చేస్తే సాధించలేనిది లేదన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శేషయ్య,ఐక్యూ కోఆర్డినేటర్ సూర్యనాగిరెడ్డి, కవిత, శ్యాంప్రసాద్, శైలజారాణి, సుధాకర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

వ్యక్తిత్వవికాసంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

సత్కార మహాసభను జయప్రదం చేయండి

కళ్యాణదుర్గం, నవంబర్ 13 ప్రభాతవార్త ఎస్.సి వర్గీకరణ సాధన పోరాటంలో అలుపెరగని అవిరళ కృషి చేసిన ఎంఆర్‌పి ఎన్ జాతీయ అధ్యక్షులు అర్‌జె ప్రకాష్ మాదిగను ఈనెల 15వ తేదిన అనంతపురం నగరంలోలని అంభేద్కర్ విగ్రహం చెత సత్కార మహాసభను జయప్రదం చేసేందుకు పెద్దఎత్తున ఎంఆర్‌పిస్ నాయకులు , కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు టైలర్ వన్నూర్‌స్వామి, కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షులు లక్ష్మణమూర్తి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం కళ్యాణదుర్గం పట్టణంలోని అంభేద్కర్ విగ్రహం వద్ద అహ్వాన పత్రికలను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో మారెన్న,నాగరాజు, వెంకటేశ్,సురేష్‌బాబు, నారాయణ,శ్రీనివాసులు పాల్గొన్నారు.

అంభేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

బ్యాచులర్ ఆఫ్ డెంటల్ సర్జరీ పరీక్షల్లో సత్తా చాటిన నివేదిత చౌదరి

కళ్యాణదుర్గం, నవంబర్ 13 ప్రభాతవార్త కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన చల్లా నివేదిత చౌదరి కర్నూలులోని పుల్లారెడ్డి డెంటల్ కళాశాలలో డెంటల్ బ్యాచులర్ డిగ్రీ చదువుతోంది. ఇటీవల నిర్వహించిన బ్యాచులర్ డెంటల్ సర్జరీ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో 4వస్థానంలో 80శాతం మార్కులతో డి స్ట్రింక్షన్ సాధించినట్లు తల్లితండ్రులు కిశోర్‌కుమార్, సెలినా చౌదరిలు తెలిపారు. ఈ సందర్భంగా తాత రాజశేఖర్‌చౌదరి, కిరణ్ చౌరది, వినయలు శుభాకాంక్షలు తెలిపారు.

చల్లా నివేదిత చౌదరి

శ్రీ అయ్యప్పస్వామి కార్తీక బుధవారం పూజలు

కణేకల్లు, నవంబర్ 13 ప్రభాతవార్త: మండల కేంద్రం లోని చెరువు కట్ట రోడ్డులో వెలసిన శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం నందు కార్తీక మాసం బుధ వారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నట్లు ఆలయ అర్చకులు వినయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే గంగపూజ, నైయాబిషేకం, పంచామృతాబిషేకం, నిర్వహించారు. సాయంత్రం శ్రీ అయ్యప్పస్వామి ఉత్సవమూర్తిని ఆలయం చుట్టూ ప్రాకార ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరస్వామి, సుధాకర్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజల్లో స్వామివారు.

'చలో అనంతపురం'.. విజయవంతం చేద్దాం

- ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు బేకరీ గంగాధర్

పుట్టపర్తి (కల్చరల్), నవంబర్ 13, ప్రభాతవార్త నవంబర్ 16న "చలో అనంతపురం" కార్యక్రమాన్ని విజయవంతం చేసి, ఐక్యత చాటుదామని ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు బేకరీ గంగాధర్ పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 16న అనంతపురంలో జరగనున్న ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా , ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారన్నారు. మాదిగ, మాదిగ ఉపకులాల, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమాన్ని నడిపిన మందకృష్ణ మాదిగ నేతృత్వంలో షెడ్యూల్ కులాల వర్గీకరణ సార్థకమవుతుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంగా అన్ని రాష్ట్రాలు షెడ్యూల్ కులాలవర్గీకరణ అమలు చేయాలని ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి నవంబర్ 16న లలిత కళా పరిషత్ లో వర్గీకరణ విజయోత్సవ సభ జరుగుతుందన్నారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మాదిగ జాతి ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.డి. నరసింహులు, పైపల్లి నరసింహులు, ఫోటో సాయి, కేశపురం వెంకట రాముడు, కుమార్, కె.నర్సింలు, సాయి ప్రసాద్, రామయ్య, సి. నరసింహులు, తపిటి గంగన్న, ఆంజనేయులు, నాగరాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బేకరీ గంగాధర్

సబ్ జైలును ఆకస్మిక తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త:

సబ్ జైలును తనిఖీ చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి శివప్రసాద్ యాదవ్

హైకోర్టు వారి ఆదేశాల మేరకు అనంత పురం జిల్లా న్యాయ సేవాది. కార సంస్థ సెక్రటరీ మరి యు సీనియర్ సివిల్ జడ్జి జి.శివప్రసాద్ యాదవ్ బుధవారం కళ్యాణ దుర్గం సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. సబ్ జైలులో బ్యారెకులు, టాయిలెట్లు, వంటగది, స్టోర్ రూమ్, రికార్డులు అన్ని తనిఖీ చేశారు. అనంతరం ఖైదీలతో సమావేశం ఏర్పాటు చేసి ఖైదీలను ఎన్ని రోజుల నుండి జైలులో ఉన్నావు?, లాయర్లు ఉన్నారా?, లేని పక్షంలో అర్హత కలిగిన వారికి లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌ని అప్పాయింట్ చేస్తామని, మీకు డాక్టర్ వస్తున్నాడా?, ఆహారం బాగుందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅథులుగా రీటైనర్ లాయర్ తిమ్మప్ప మరియు పిఎల్‌వి అనిత మరియు కోర్టుసిబ్బంది భవ్య, చంద్రమౌళి పాల్గొన్నారు.

నేటి నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

కణేకల్లు, నవంబర్ 13 ప్రభాతవార్త: శాఖగ్రంథాలయం కణేకల్లునందు 57వజాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నేటినుండి 20వతేదీవరకు జరుగుతాయని గ్రంథాలయఅధికారి వన్నూరుస్వామి బుధవారం ఒకప్రకటనలోతెలిపారు. కావున ఈగ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 14వతేదీ బాలల దినోత్సవం, 15వ తేదీన పుస్తక పఠనం, 16వ తేదీన గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుట, 17వ తేదీన కవి సమ్మేళన, 18వ తేదీన విద్యార్థి విద్యార్థులకు క్రీడల పోటీలు నిర్వహించడం, 19వ తేదీన మహిళా దినోత్సవం, 20వ తేదీన చదవడం మాకి ఇష్టం వారోత్సవాలు ముగింపు వేడుకలు జరుగుతాయని వన్నూరుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు మరియు విద్యార్థి విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

గ్రంథాలయ వారోత్సవాలు

బెలుగుప్ప, నవంబర్ 13 ప్రభాతవార్త మండల కేంద్రంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తామని గ్రంథాలయ అధికారి ఎ.ప్రతాప్‌రెడ్డి పత్రికా విలేకరులతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 14వ తేది నుంచి 20వ తేది వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తామని, 14న బాలల దినోత్సవం, 15న స్వాతంత్ర్య సమరయోధుల గురించి పిల్లలకు తెలియజేయడం, 16న పుస్తక పఠనం, 17న కవి సమ్మేళనం, 18న వ్యాసరచన పోటీలు, 19న మహిళా దినోత్సవం, 20న డిజిటల్ గ్రంథాలయం గురించి విద్యార్థులకు తెలియజేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు.

బడి రుణం తీర్చు కుందాం

కంప్యూటర్ సామాగ్రిని అందజేస్తున్న దృశ్యం

బెలుగుప్ప, నవంబర్ 13 ప్రభాతవార్త మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-06లో చదివిన పూర్వపు విద్యార్థులు 45వేలు విలువ చేసే కంప్యూటర్‌కు సంబంధించిన సామాగ్రిని పాఠశాలకు వితరణగా ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, మండల విద్యాధికారి మల్లారెడ్డికి పూర్వ విద్యార్థులు అందజేశారు. పాఠశాలకు సంబంధించిన మరికొన్ని వితరణగా అందజేస్తామని వారు తెలియజేశారు. ఉపాధ్యాయ బృందం పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వినాయకుని ధ్వజస్తంభం ప్రతిష్టాపన

బెలుగుప్ప, నవంబర్ 13 ప్రభాతవార్త మండల కేంద్రం లో శ్రీ వరసిద్ధి వినాయకుని దేవాలయం ఆవరణంలో ఆలయ కమిటీ సభ్యులు బ్రహ్మశ్రీ శ్రీరంగం సర్ మన్మోహన్ తంత్రి స్వామివారితో ఆవరణంలో భక్తుల కోలాటంతో ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు. అందులో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ధ్వజస్తంభ ప్రతిష్టాపనకు ఇతర గ్రామాల నుంచి కూడా తిలకించడానికి వచ్చారు. అనంతరం వచ్చిన భక్తాదులందరికీ తీర్థప్రసాదాలు అందిస్తూ వినాయకుని విగ్రహాన్ని భక్తులంతా కలిసి ఊరేగింపు, మంగళచెరువు గంగ ఒడిలోకి భక్తాదులంతా నిమజ్జనంగావించారు.

ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేసిన దృశ్యం

పంచాయితీల అభివృద్ధి ప్రణాళిక మీద శిక్షణ

రొద్దం నవంబర్ 13 ప్రభాతవార్త మండల పరిధిలోని రొద్దం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం గ్రామ పంచాయతీల అభివృద్ధి శిక్షణ ప్రణాళిక కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ శిక్షణ కార్యక్రమానికి ఎంపీడీవో రామకుమార్ కోర్సు డైరెక్టర్గా విస్తరణాధికారి గోవిందప్ప పంచాయతీ కార్యదర్శులు ముత్యాల నాయుడు రాజశేఖర్ శిక్షకులకు వ్యవహరించారు అభివృద్ధి సుస్థిర లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని గ్రామసభలో నిర్వహించి అన్ని అనుబంధ శాఖల అధికారులను పూర్తిగా ప్రజలందరిని భాగస్వామ్యంతో గ్రామపంచాయతీల అభివృద్ధిని చేయాలని శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు వెలుగు వివోఏల

03ATP13_03ATP13.qxd 13-11-2024 PM 11:47 Page 1

వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ పదవి నుంచి కప్పట్రాళ్ల బొజ్జమ్మను వెంటనే తొలగించాలి
- ఏపి వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ మాధవయ్య డిమాండ్

అనంతపురం అర్బన్, నవంబర్ 13 ప్రభాతవార్త

వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్‌గా బొజ్జమ్మను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ం నియమించడం పట్ల ఏపి వాల్మీకి బోయ సంఘం అనంతపురం జిల్లా అధ్య క్షుడు బోయ మాధవయ్య ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపబట్టారు. బుధవారం నగరంలోని రుద్రంపేట వాల్మీకి భవన్లఓ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో దాదాపు 45 నుంచి 50లక్షల జనాభా కలిగిన వాల్మీకుల మనోభా వాలకు వ్యతిరేకంగా ఏకిల నాయుడు కులానికి చెందిన కర్నూలు జిల్లా కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన బొజ్జమ్మను నియమించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వాల్మీకి బోయలకు చెందిన వ్యక్తులకు కాకుండా ఏకిల నాయుడు, దొరల తెగకు చెందిన వ్యక్తులకు పదవులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. అనేక ఇంటర్వ్యూల్లో బొజ్జమ్మ మాట్లాడుతూ.. మేము ఏకిల నాయుడు అని దొరలు అని తానే స్వయంగా చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆమె నియామకం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా వాల్మీకి బోయలు ప్రభుత్వం నిర్ణయం పట్ల తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని, వాల్మీకుల ఆగ్రహానికి గురికాక ముందే ఆమె నియామకాన్ని తక్షణం రద్దు చేసి వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చెడిపోతుల కేశవ, అనంతపురం పట్టణ ప్రధాన కార్యదర్శి కె.ముత్యాలు, వాల్మీకి మహిళా నగర అధ్యక్షురాలు మంజుల, బుక్కరాయ సముద్రం ఆది నారాయణ, ప్రొఫెసర్ యూత్‌వింగ్ అధ్యక్షుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బోయ మాధవయ్య

16న మాదిగల ఆత్మీయ సదస్సు
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న మందకృష్ణమాదిగ - మాదిగ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగాధర్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

ఈ నెల 16వ తేదిన అనంతపురం పట్టణంలో లలిత కళ పరిషత్‌లో జరిగే ఉమ్మడి అనంతపురం జిల్లా మాదిగల ఆత్మీయ సదస్సును జయప్రదం చయాలని మాదిగ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగాధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ఎంఆర్‌పిఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. ఎస్సీ లలో ఉన్న 59 కులాలకు సమన్యాయం జరగాలని గత 30 సంవత్సరాలుగా అనేక రకాల ఉద్యమాల ద్వారా నిబద్ధత, నిజాయితీతో మందకృష్ణ మాదిగ పోరాటం చేయడం వల్ల ఇటీవల ఆగస్టు ఒకటో తేదిన భారతదేశ అత్యుత్తమ న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణను ఏ రాష్ట్రాలకు ఆ రాష్ట్రాలు అక్కడి పరిస్థితులు డిమాం డ్‌ను బట్టి సామాజిక న్యాయం దృక్పథంతో ఎస్సీ వర్గీకరణను అమలు చేసుకోవచ్చని తీర్పునిచ్చిన త ర్వాత మొదటి సారిగా మందకృష్ణ మాదిగ అనం తపురం ఉమ్మడి జిల్లా పర్యటనకు వస్తున్నారన్నారు.

గంగాధర్

14న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

పామిడి, నవంబర్ 13 ప్రభాతవార్త

స్థానిక గ్రంథాలయంలో ఈ నెల 14వ తేది నుంచి 20వ తేది వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిణి వెంకటలక్ష్మి బుధవారం ప్రభాతవార్త ద్వారా తెలియజేశారు. గురువారం గ్రంథా లయ వారోత్సవాలను ప్రారంభించి బాలల దినోత్సవాన్ని జరపడం, 15న పుస్తక ప్రదర్శన, పుస్తక రచన ప్రాముఖ్యత, మాదక ద్రవ్యాలపై అవగాహన, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ఆర్. రంగనాథన్, పాతూరి నాగభూషణం, ఐఎన్‌జి వెంకటరమ ణయ్య వారిని స్మరించుట, 17న కవి సమ్మేళనం, సెమినార్లు,రచయితల సందేశాలు, 18న పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ క్రీడల పోటీలు, 19న మహిళలకు రంగవల్లి, అల్లికలు, వివిధ పోటీల నిర్వహణ, 20న డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన సామూ హిక స్వీయపఠనం వారోత్సవాలమ ఉగింపు వేడుకలను చేపడుతున్నట్లు తెలియజేశారు. గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లకు తహశీల్దార్, ఎంపిడిఓ, ఎంఈఓ కార్యాలయాలు, ఆదర్వ, జడ్పిహెచ్ఎస్, టిసి ఉన్నత పాఠశాలల్లో అందజేసి వారిని ఆహ్వానించడం జరిగిం దని గ్రంథాలయ అధికారిణఱ వెంకటలక్ష్మి వెల్లడించారు.

గ్రంథాలయ వారోత్సవాలకు ఎంపిడిఓను ఆహ్వానిస్తున్న దృశ్యం

స్వచ్ఛందంగా టిడిపి సభ్యత్వాన్ని తీసుకుంటున్న ప్రజలు
- టిడిపి నాయకులు గౌసుపీరా, మోహన్

పామిడి, నవంబర్ 13 ప్రభాతవార్త

టిడిపి సభ్యత్వ నమోదుకు మంచి స్పందన వస్తుందని ప్రజలు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వాన్ని తీసుకుంటున్నారని నగర పంచాయితీ మాజీ చైర్మన్ గౌసుపీర, ఆ పార్టీ మ ఆజీ కన్వీనర్ భౌమ్మా మోహన్ పేర్కొన్నారు. గ్రామ పంచాయితీ పరిధిలోని 10వ వార్డులో బుధవారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంరద్భంగా వారు మాట్లాడుతూ.. కార్యకర్తల సంక్షేమానికి అధినేత నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ కృషి చేస్తున్నారని పార్టీ శాశ్వత సభ్య త్వము రూ.లక్షకాగా, రూ.1000లతో సాధారణ సభ్యత్వము తీసుకున్న కార్యకర్తలకు గతంలో రూ.2 లక్షలు ఉన్నటువంటి బీమాను ప్రస్తుతం రూ.5 లక్షలకు పెంచటం జరిగిందన్నారు. ప్రతి కుటుంబానికి టీడీపీ సభ్యత్వం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ బలోపే తానికి పాటుపడుతున్నా మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నల్ల బోతుల శ్రీనివాసులు, సుంకప్ప, తిమ్మప్ప, హమాలీ గోపాల్, కొండాపురం రఫీ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్న ఆ పార్టీ శ్రేణులు

ప్రజా పోరు ధర్నా విజయవంతం చేద్దాం..!

ఆత్మకూరు నవంబరు 13 ప్రభాతవార్తేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై అధిక ధరలను మోపడం నిరసిస్తూ సిపిఎం పార్టీ తలపెట్టిన ప్రజా పోరు కార్యక్రమం విజయవంతం చేద్దామని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు సిపిఎం నాయకులు మాట్లాడుతూ సిపిఎం ఈనెల 14వ తేదీ తలపెట్టిన ప్రజా పోరు ధర్నా జయప్రదం చేయండని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పెను భారాలు మోపుతన్నాయని, ధరలు హద్దు అదుపు లేకుండా పెరిగిపోవడంతో సామా న్య మధ్య తరగతి ప్రజలు జీవితాలు దుర్భారంగా మారుతున్నాయని మండి పడ్డారు. వీటిని వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేయాలని సిపిఎం ఆత్మకూరు కమిటీ పిలుపు నివ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వము విద్యుత్ ఛార్జీలు పెంచము అంటూనే తక్షణం గ్రూప్ ఆఫ్ చార్జీలు పేరుతో 6,400 కోట్ల రూపాయలు భారాన్ని చంద్రబాబు ప్రభుత్వం ప్రజలపై వేయడాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఉచిత ఇసుక అమలు చేయాలని, మహిళలపై దాడులు అరికట్టాలని,వరద బాధితులకు నష్టపరిహారం అందించాలని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తున్న యువతకు నిరాశ చూపుతున్నారని ఎద్దేవ చేశారు.రాష్ట్రం ప్రభుత్వం 16 వేల డీ ఎస్సీ ద్వారా ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. నిత్యవసర సరుకులు తగ్గించాలి ,కూరగాయలు వంటనూనె బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. అం తర్జాతీయ క్రూడ్ ఆయిలు ధరలు తగ్గిన మనదేశంలో మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతూనే ఉన్నాయని మండిపడ్డారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యవసర వస్తువులు తక్కువ ధరలకే ప్రజలకు అందించాలి కోరుతూ సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం సిపిఎం నాయకులు రైతు సంఘం నాయకులు ప్రజాపోరు ధర్నా గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాము, సువర్లమ్మ ,జయమ్మ వలి, లక్ష్మన్న ,పోలమ్మ ,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రికలను విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థినిఎంపిక

అనంతపురం స్యూటౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో అశోక్ నగర్‌లో ఉన్న శ్రీ సాయి విద్యా నికేతన్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థినీ రంగిశెట్టి మనస్విని జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ అండర్-17 విభాగానికి ఎంపికైంది. సూ ్కలర్గేమ్స్ ఫెడరేషన్ వాళ్లు నిర్వహించిన అండర్-17 టేబుల్ టెన్నిస్ విభాగంలో రాష్ట్రస్థాయి లో మంచి ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ నెల 17 నుంచి 21 వరకు డయు అండ్ డామన్‌లో జరుగు జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైనందున పాఠశాల కరస్పాండెంట్ కుసుమ పుల్లారెడ్డి, ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి, డైరెక్టర్ రామకృష్ణరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు కేశవరెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. జాతీయస్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి తమ పాఠవాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు.

విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

రాష్ట్ర డిప్యూటీ స్పీకర్‌ను అభినందించిన ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు

రఘురామకృష్ణమరాజును సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం, నవంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా నియమితులై ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు రఘురామకృష్ణం రాజును బుధవారం అమరావ తిలో ఉమ్మడి అనంతపురం జిల్లా శాసనసభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వంపై గతంలో రఘురామకృష్ణమరాజు ఎంపిగా పలు విమర్శలు గుప్పించి ఫైర్ బ్రాండ్‌గా గుర్తింపు తెచ్చుకున్న విషయం తెలిసిం దే. ఎన్నికల ముందే వైసీపీ నుంచి టిడిపిలోకి చేరి ఉండి నియోజకవర్గంలో నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రస్తుతం రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం ఉమ్మడి అనంతపు రం జిల్లాకు చెందిన మంత్రి సత్యకుమార్ యాదవ్, తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యుడైన మడకశిర ఎ మ్మెల్యే ఎంఎస్.రాజు, ఎమ్మెల్యేలు దగ్గు పాటి ప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, గుమ్మనూరు జయరాం తదితరులు డిప్యూటీ స్పీకర్‌గా నియమితులైన రఘురామకృష్ణం రాజుకు పట్టు శాలువా, బొకేతో అభినందించారు.

15న లక్షదీపారాధన మహోత్సవం
- శ్రీభోగేశ్వరస్వామి దేవాలయ కార్యనిర్వహనాధికారి కృష్ణయ్య

పామిడి, నవంబర్ 13 ప్రభాతవార్త

శ్రీభోగేశ్వరస్వామి దేవాలయంలో ఈ నెల 15న పౌర్ణమి శుక్రవారం సాయంత్రం లక్షదీపారాధన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి కృష్ణయ్య నేడొక ప్రకటనలో తెలిపారు. ఉదయం గణపతి పూజ, మాన్యాసపూర్వక ఏకాదశవార రుద్రాభిషేకం, బిల్వార్చన, మహామంగళహారతి గావించి సాయంత్రం లక్షదీపార్చన, జ్వాలాతోరణం జరుపబడుతుందన్నారు. భక్తాదులు నూనె, విత్తులను సాయంత్రం 4 గంటలలోపు దేవాలయంలో అందజేయాలని ఆయన కోరారు.

15 నుంచి జన్ జాతీయ గౌరవ్ దివాస్ ఉత్సవాలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

మినిస్ట్రీ ఆఫ్ ట్రైబుల్ అఫైర్స్ (ఎంఓటిఎ), రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు జన్ జాతీయ గౌరవ్ దివస్ ఉత్సవాలను ఈ నెల 15 నుంచి 26వ తేది వరకు మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ వారు ఎంపిక చేయబడిన ధర్తి అబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకముకు ఎంపిక చేయబడిన 3 మండలాల్లోని గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామాంజినేయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శింగనమల మండలంలో నాగులగుడ్డం తాండా, గుంతకల్ మండలంలోని గుండాల తాండా, వజ్రకరూరు మండలంలో వెంకటంపల్లి చిన్న తాండా, వెంకటంపల్లి పెద్ద తాండాలలో నిర్వహిస్తున్నామని, కావున జిల్లా స్థాయి జన్‌జాతీయ గౌరవ్ దివస్ ఉత్సవాలను ఈ నెల 15న కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో ఉదయం 10:30 గంటలకు 150వ బిర్సా ముండా జయంతి సందర్భంగా పథకమును జిల్లా కలెక్టర్ ఆధ్వర్యములో నిర్వహిస్తున్నామని తెలిపారు.

వ్యవసాయ రంగానికి కేటాయించిన బడ్జెట్‌ను స్వాగతిస్తున్నాం
- హంద్రీనీవా ప్రాజెక్టుకు భారీ నిధులు కేటాయించడం హర్షనీయం
- అనంతపురం జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సరిపూటి రమణ

అనంతపురం అర్బన్, నవంబర్ 13 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నా రా చంద్రబాబు నాయుడు ఆదే శాను సారం ఆర్థిక మంత్రి ప య్యావుల కేశ్శ్ శాసనసభలో ఆర్థిక బడ్జెట్ ప్రవేశ పెట్టడం ద్వా రా వ్యవసాయ రంగానికి రైతాం గానికి భారీగా నిధుల కేటాయి ంపు ఉమ్మడి అనంతపురం జిల్లాకు జీవనాడి హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు ఈ ఏడాది బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం 822 కోట్ల రూపాయలను కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామని అనంతపురం జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సరిపూటి రమణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరువు జిల్లా రైతాంగం తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

సరిపూటి రమణ

డిఈఓకు శుభాకాంక్షలు తెలిపిన ఏపిటిఎఫ్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

అనంతపురం నూతన డీఈఓగా బాధ్యతలు స్వీకరించిన ప్రసాద్‌బాబుని బుధవారం సాయంత్రం ఏపిటిఎఫ్‌రాష్ట్ర కార్యదర్శి బాపిరెడ్డి ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయ సంపాదకులు నరేష్, గురురాజు, సాంబశివరెడ్డి, సూర్య నారాయణ, లక్ష్మన్న, ఎల్లప్ప, ఈశ్వరయ్య, ప్రభాకర్, మధన్, శివారెడ్డి, రాధాకృష్ణ, చంద్రరాజు, గోవర్ధన్, వెంకటేషులు, శ్రీనివాసులు, మోహన్‌రాజు, నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

.గ్రామ పంచాయితీల అభివృద్ధి కొరకు సమగ్ర ప్రణాళికలు తయారు చేయాలి
- జిల్లా పరిషత్ సీఈఓ వెంకట సుబ్బయ్య

శింగనమల, నవంబర్ 13 ప్రభాతవార్త

గ్రామ పంచాయితీల అభివృద్ధి కొరకు సమగ్ర ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా పరిషత్ సీఈఓ వెంకట సుబ్బయ్య తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గ్రామ పంచాయితీ సర్పంచులకు, ఎంపిటిసిలకు,పంచాయితీ కార్యదర్శిలకు జరుగుతున్న గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలు 2025-26 శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయితీ అభివృద్ధి కొరకు ప్రణాళికలు త యారు చేసేసమయంలో పంచాయితీ పరిధి లోని మహిళలు విద్య, వైద్యం, యువత విద్యార్థులు, రైతులు కూలీలను అందరినీ దృష్టిలో ఉంచుకుని తయారు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి, విడుదలైన నిధులను అభివృద్ధికి వాడుకోకపోతే భవిష్యత్తులో ఆయా గ్రామ పంచాయితీల అభివృద్ధికి ఆస్కారం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నిర్మలాకుమారి, శింగనమల గ్రామ సర్పంచు నాగము నెమ్మ, వైస్ ఎంపిపి విజయ, ఈఓఆర్డి వెంకటలక్ష్మి, మండల పరిధిలోని పంచాయితీ సర్పంచులు, ఎంపిటిసిలు పంచాయితీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి సిఇఓ వెంకట సుబ్బయ్య

సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులు అధికారులు

అపార్ కోసం పాఠశాలల్లో ఆధార్ సెంటర్‌లు నిర్వహించాలి
- ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

విద్యార్థులకు ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (ఆపార్) నమోదులో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమస్యలను తీర్చడం కోసం అవసరం మేరకు ఆధార్ సెంటర్‌లను కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈ రోజు జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ నూతన విద్యా విధానం-2020లో భాగంగా దేశంలోని విద్యార్థుల ందరికీ ఒకటే స్టూడెంట్ కార్డు ఉండా లనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వ ం ఆటోమేటెడ్ పెర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ(ఆపార్) ను అమలు చేసిందని, ఆపార్ నమోదు కోసం విద్యార్థి పాఠశాల రికార్డులు, యు-డైస్, ఆధార్‌లో ని వివరాలు అన్ని కూడా ఒకే విధంగా ఉండాలన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అంద జేస్తున్న దృశ్యం

అట్టహాసంగా తెప్ప తిరునాళ్ల మహోత్సవం
- ముఖ్య అతిథిగా హాజరైన బండారు రవికుమార్, బండారు లీలావతి

శింగనమల, నవంబర్ 13 ప్రభావార్త

మండల కేంద్రంలోని శ్రీరంగరాయల చెరువులో కార్తిక మాసం సందర్భంగా నిర్వహించే తెప్ప తిరునాళ్ల మహోత్సవం బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తల్లిదండ్రులు, టిడిపి నాయకులు బండారు లీలావతి, బండారు రవికుమార్‌లు హాజరయ్యా రు. ఈ సందర్భంగా శ్రీసీతా రామల క్ష్మణ శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి గోల్కొండ వెంకటరమణస్వామివారి తెప్పలో ఉంచి శ్రీరంగరాయల చెరువులో ఊరేగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చారు. అనంతరం స్వామివారి జలవిహారం అనంతరం గ్రామంలో పెద్ద ఎత్తున ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమంలో బండారు కిన్నెరశ్రీ, సాయి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, భక్తాదులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

స్వాములకు పూజలు నిర్వహిస్తున్న బండారు కుటుంబం

గంగమ్మ తల్లికి పూజలు నిర్వహిస్తున్న బండారు రవికుమార్

తెప్పోత్సవం తిలకించడానికి పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తాదులు

నేడు జిల్లాకు అహుడా చైర్మన్ టిసి వరుణ్ రాక

అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

అనంతపురం హిందూపురం డెవలప్‌మెంట్ అథారిటీ నూతన చైర్మన్‌గా ఎంపికైన జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ గురువారం అనంతపురం జిల్లాకు రానున్నార. ఈ సందర్భంగా ఆయనకు స్వాగతం పలకడానికి జనసైనికులు పెద్దఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. జనసేన ఆధ్వర్యంలో చేపట్టబోయే ర్యాలీకి అనంతపురం ఉమ్మడి జిల్లా నుండి భారీ జన సమీకరణ చేస్తున్నారు. అనంతపురం జిల్లా పరిధి ప్రారంభం అయ్యే బాటసుంకులమ్మ ఆలయం వద్ద పెద్దఎత్తున స్వాగతం ఏర్పాట్లు చేశారు. తొలుత బాటసుంకులమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం టిసి వరుణ్ గుత్తి, శింగనమల నియోజకవర్గంలోని హైవే మీదుగా అనంతపురం నగరానికి చేరుకుంటారు. సోముదదొడ్డిలోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి అక్కడి నుండి గుత్తిరోడ్డు, మార్కెట్‌యార్డు, పాతూరు. శ్రీకంఠం సర్కిల్, ఎన్‌టిఆర్ సర్కిల్, క్లాక్‌టవర్, సప్తగిరి సర్కిల్ మీదుగా ర్యాలీగా తన నివాసానికి చేరుకోనున్నారని జనసేన నాయకులు తెలిపారు. జనసేన పార్టీకి కూటమి ప్రభుత్వంలో అధిక ప్రాధాన్యత ఇస్తూ టిసి వరుణ్‌కు నామినేటెడ్ పదవిని కట్టబెట్టడం పట్ల జిల్లాలోని జనసైనికులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

టిసి వరుణ్‌కు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

మాకు తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించండి
- జిల్లా వ్యవసాయాధికారికి విన్నవించిన ఎంపిఇఒలు

అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

మా ఉద్యోగాలు మాకు ఇప్పించండి అని ఎంపిఇఒలు జిల్లా వ్యవసాయాధికారి ఉమా మహేశ్వరమ్మను వేడుకు న్నారు. బుధవారం ఉమ్మడి అనంత జిల్లాకు చెందిన పలువురు బాధిత ఎంపిఇఒలు జిల్లా వ్యవ సా యాధికారి శాఖ కార్యాల యంలో ఆమెను కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. గత వైసిపి సర్కార్ అవసరం లేకపోయినా ఓడీపై చిత్తూరు జిల్లాకు తమను పంపారని పలు కారణాలతో కొందరిని ఉమ్మడి చిత్తూరులో తాము ఉద్యోగం చేయలేదని, అప్పాంట్లో వుంచారని, మరికొందరికి ఉద్యోగం నుండి తొలగిస్తున్నట్లు నోటీసులు ఇచ్చారన్నారు. మెటర్నటీ సెలవుల్లో వెళ్లిన కొందరిని తిరిగి అక్కడి అధికారులు ఉద్యోగంలో చేర్చుకోలేదన్నారు. ఓడీపై పంపిన వారిలో అనేక మంది మహిళా సిబ్బంది వున్నారని చంటి పిల్లలను కుటుంబా లకు దూరంగా వుండలేక చిత్తూరు జిల్లాలో పనిచేయలేక మిన్నకుండి పోయారన్నారు. వ్యవసాయ శాఖలో సిబ్బంది క్రమబద్ధీకరణ నేపథ్యంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం లోనైనా తమకు తిరిగి జిల్లాలో ఉద్యోగ అవకాశం కల్పించాలని వారు కోరారు. ఇందుకు జిల్లా వ్యవసాయాధికారి స్పందిస్తూ ప్రస్తుతం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పనిచేస్తున్న ఎంపిఇఒల ఓడీలు రద్దు చేసిన నేపథ్యంలో వారికి మాత్రమే జిల్లాలో తిరిగి పోస్టింగ్ ఇచ్చేందుకు అవకాశం వుందన్నారు. మీ సమస్యను రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తన పరిధిలో ఏమిలేదని వ్యవసాయాధికారి స్పష్టం చేశారు.

జిల్లా వ్యవసాయాధికారికి విన్నవిస్తున్న దృశ్యం

నేటి నుంచి బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 14న బాలల దినోత్సవం సందర్భంగా గురువారం బుక్కరాయసముద్రం కేజిబివిలో బాలల హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఐసిడిఎస్ పిడి బిఎస్.శ్రీదేవి బుధవారం ఒక ప్రకటనలో తె లిపారు. అలాగే ఈ నెల 15న నార్పలలోని ఎపిఎం జెపిఆర్ స్కూల్‌లో బాలికల భద్రతపై అవగాహని కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ నెల 16న కొర్రపాడులోని ఎపిఎస్‌డబ్ల్యూఆర్ఇఐఎస్ స్కూల్‌లో ఆన్‌లైన్ భద్రతపై అవగాహన కార్యక్రమం, ఆన్‌లైన్ సేఫ్టీ వీడియోల ప్రదర్శన చేస్తామన్నారు. ఈనెల 18న బాలల హక్కులు, బాలలకు సంబంధించి చట్టాలపై అవగాహన కార్యక్రమం, బాల్య వివాహాలపైన జిల్లా కేంద్రంలోని నవోదయ కాలనీలోని ఎపిటిడబ్ల్యూఆర్ స

04ATP13_04ATP13.qxd 13-11-2024 PM 11:58 Page 1

బుక్కపట్నం చెరువు ముంపు రైతులను ఆదుకోండి
- ముఖ్యమంత్రిని కోరిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

శ్రీ సత్యసాయి జిల్లా , నవంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:

రాష్ట్రంలోని అతిపెద్ద చెరువుల్లో రెండవ చెరువుగా ప్రసిద్ధిగాంచిన బుక్కపట్నం చెరువు కింద జీవనం సాగిస్తున్న రైతులు హంద్రీనీవా ద్వారా వచ్చే కృష్ణా నీటి ముంపునకు గురయ్యారని, ప్రభుత్వం ఆదుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్యమంత్రిని కోరారు. అమరావతిలో బుధవారం జరిగిన అసెంబ్లీ జీరో అవర్‌లో బుక్కపట్నం చెరువు నీటి ముంపు బాధిత రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళారు. ప్రభుత్వం ప్రత్యేక పరిహారం మంజూరు చేసి మానవత్వంతో వారికి తగిన పరిహారం చెల్లించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే విన్నవించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఉన్న బుక్కపట్నం చెరువు రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద చెరువు అన్నారు. సుమారు 392 మంది రైతులు 465 ఎకరాలలో ఏడాదికి రెండు పంటలు సాగు చేస్తారన్నారు. రైతాంగాన్ని ప్రత్యేక దృష్టితో ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు దృష్టికి తీసుకు వచ్చారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు తప్పకుండా ప్రభుత్వం తరపున ముంపు రైతలకు పరిహారం అందేలా చూస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

మద్యం దుకాణాల్లో, బార్లలో ఎలాంటి ఉల్లంఘనలకు అవకాశం ఉండరాదు

అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

జిల్లాలో నిర్వహిస్తున్న మద్యం దుకాణాల్లో, బార్లలో ఎలాంటి అవకత వకలు, ఉల్లంఘనలకు అవకాశం లేకుండా ఎక్సైజ్ అధికారులు నిరంతరం నిఘా వుంచాలని ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ నాగమద్దయ్య ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని నాయక్‌నగర్‌లో వున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని ఎక్సైజ్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, చెక్‌పోస్టు బోర్డర్ పెట్రోలింగ్ ఇన్‌స్పెక్టర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమా వేశానికి అసిస్టెంట్ కమీషనర్ మునిస్వామి, అనంతపురం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మద్యం దుకాణాలు, బార్లలో ఎలాంటి ఉల్లంఘ నలు వుండకూడదని, అన్ని మద్యం షాపుల వద్ద ఎంఆర్‌పి ధరల పట్టిక ఏర్పాటు చేయించాలని, డాబాలు, హోటళ్లలో మద్యపానం జరగకుండా చూడాలన్నారు. ఎక్కడా అనధికార మద్యం అమ్మ కాలు జరగరాదన్నారు. కర్ణాటక మద్యం పూర్తిగా అరికట్టాలని, గంజాయి అమ్మకాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని నాటుసారా ప్రభావిత ప్రాంతాలను ఏబిసి కేటగిరిలుగా విభజించి నిరంతరం దాడులు నిర్వహించి నాటుసారాను పూర్తిగా అరికట్టాలనమోదు చేయాలని, పెండింగ్ కేసులో విచారణ వేగవంతంగా పూర్తి చేసి కోర్టులో చార్జ్‌షీట్ సమర్పించాలని సిబ్బం దికి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అనంతపురం జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రేవతి, ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీరామ్, అనంతపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సత్యనా రాయణ, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జయనాథరెడ్డి, ఇతర స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, చెక్‌పోస్టు ఇన్‌స్పెక్టర్లు, బోర్డర్ పెట్రోలింగ్ పార్టీ ఇన్‌స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న అనంతపురం ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ నాగమద్దయ్య

హాజరైన ఎక్సైజ్ అధికారులు

బడ్జెట్‌లో అనంతపుర్‌కు నిధులు ఇచ్చారు
- కరువు రైతులకు సహాయం ఏది - కాంగ్రెస్ నేత దాదాగాంధీ

అనంతపురం, నవంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాలో వర్షాభావంతో నష్టపోయిన రైతులు ఆదుకునే విధంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని అనంతపురం అర్బన్ క ఆంగ్రెస్ ఇన్‌చార్జ్ శాలి దాదాగాంధీ విమర్శించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశాలులో ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఎక్కువ ప్రాధాన్యత లేదు జిల్లాకు అరకొరగా నిధులు ప్రకటించారు. జిల్లా కరువుతో మునిగిపోయింది. రైతాంగం పూర్తిగా వర్షభావంతో ఆధార పడుతున్నారు. సరైన సమయంలో వర్షాలు రాక రైతులు వేసిన పంటలు ఎండిపోయాయి. రైతులు పూర్తిగా నష్టపోయారు. బడ్జెట్ సమావేశాలులో ప్రకటించిన రైతు నిధి 4వలే కోట్ల రూపాయలు ప్రకటించారు. నష్టపోయిన రైతులకు ఈ బడ్జెట్ సరిపోదు, కనీసం 10 వేల కోట్ల రూపాయల ప్రకటించాలన్నారు. అనంతపురం జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. హంద్రీనీవా పునరుద్ధరణ పను లు వెంటనే చేయాలి, లక్ష ఎకరా ల సామర్థ్యం కలిగిన హంద్రీనీవా కాలువ పనులను వెడల్పు చేయాలి, ఆరు క్యూసెక్కుల నీటి సామర్థ్యం పెంచాలి 34వేల ఎకరా లకు నీరు అందించాలి, పిఏబిఆర్ నుంచి 11 టిఎంసీల సామర్థ్యంతో 3625 గ్రామాలకు పిఏబిఆర్ రైట్ కెనాల్ ద్వారా 49 చెరువులు హంద్రీనీవా నుంచి హెచ్‌ఎల్‌సికి నింపాలి. అనంతపురం జిల్లా రైతాంగం మొత్తం నీటిపైన ఆధారం ఆధారపడి ఉన్న జిల్లా అనంతపురం జిల్లా అనుభవం క లిగిన జిల్లా మంత్రి, చీఫ్‌విప్ అదే విధంగా అనంతపురం నగర అభివృద్ధిపై దృష్టి సారించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కాపు గాజుల వాసు, కృష్ణ వారీబాషా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్‌పార్టీ నేత దాదాగాంధీ

ప్రతి రైతు పంటల బీమా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలి
- జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 13 ప్రభాతవార్త

ప్రతి రైతు పంటల బీమా నమోదు చేసుకోవాలని ఇందుకోసం అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వ్యవసాయ, అనుబంధ శాఖలకు సంబంధించి ప్రైమరీ సెక్టార్‌పై జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పంటల బీమాకు సంబంధించి రైతు వాటా రైతు వెంటనే చెల్లించి నమోదు చేసుకోవాలని, నవంబర్ 15 నుండి డిసెంబర్ 15వతేదీ వరకు నెల రోజుల పాటు పంటల బీమా నమోదుకు సమయం వుందని, నెలరోజుల సమయంలో రైతులు పంటల బీమా నమోదు పూర్తయ్యేలా వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

క్షేత్రస్థాయిలో పత్తి కొనుగో లుకు సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని మార్కెటింగ్ శాఖ ఎడిని ఆదేశించారు. జిల్లాలోని రైతు సేవా కేంద్రాల్లో ఎరువులకు సంబం ధించి రైతు వాటాని ఏపి మార్క్‌ఫెడ్‌కు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు చెల్లించేలా చూడాలన్నారు. వ్యవసాయ అనుబంధశా ఖల అధికారులు వారి శాఖ పరిధిలో వంద రోజుల ప్రణాళికను కేటాయించిన లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నా రు. జిల్లా సిరికల్చర్ కింద పంటల సాగుకు అనువైన ప్రాంతాలను గుర్తించాలన్నారు. ఆయాశాఖల పరి ధిలో ప్రభుత్వ పథకాలు, కార్యక్ర మాల కింద పూర్తిస్థాయిలో లక్ష్యాలను చేరుకునేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, ఫిష రీస్ డిడి శ్రీనివాస్‌నాయక్, ఏపిఎం ఐపి పిడి రఘునాథరెడ్డి, డిపిఒ అరుణకుమారి, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, ఏపి మార్క్‌ఫెడ్ ఏడి పెన్నేశ్వరి, సిరికల్చర్ డిఎస్ఒ ఆంజ నేయులు, ఆత్మ పిడి మద్దిలేటి, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

డిఈఓకు శుభాకాంక్షలు తెలిపిన ఏపిటిఎఫ్ నాయకులు

డిఈఓను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

అనంతపురం నూతన డీఈఓగా బాధ్యతలు స్వీకరించిన ప్రసాద్‌బాబుని బుధవారం సాయంత్రం ఏపిటిఎఫ్‌రాష్ట్ర కార్యదర్శి బాపిరెడ్డి ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయ సంపాదకులు నరేష్, గురురాజు, సాంబశివరెడ్డి, సూర్యనారాయణ, లక్ష్మన్న, ఎల్లప్ప, ఈశ్వరయ్య, ప్రభాకర్, మధన్, శివారెడ్డి, రాధాకృష్ణ, చంద్రరాజు, గోవర్ధన్, వెంకటేషులు, శ్రీనివాసులు, మోహన్‌రాజు, నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఈవెంట్‌కు హాజరైన ఎన్‌సిసి క్యాడెట్లు

హాజరైన ఎన్‌సిసి క్యాడెట్‌లు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల ఎన్‌సిసి క్యాడెట్‌లు, అధికారులు, ఎం.మురళీ, ఎం.జయనుబేగం, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఈవెంట్‌కు హాజరైనందుకు గౌరవం పొందారు. జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, ఎన్‌సిసి యొక్క అంకితభావం, సేవలను ఆయన అభినందించారు. క్యాడెట్లు, కమ్యునిటీకి అందించే విలువైన అవకాశాలను హైలెట్ చేస్తూ, ఈ గుర్తింపు కోసం ఎన్‌సిసి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

సాయి విజ్ఞాన్‌లో డెంటల్ క్యాంప్

డెంటల్ క్యాంపు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

స్థానిక మూడవ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో యాజమాన్య ఆధ్వర్యంలో నిర్వహించిన డెంటల్ క్యాంప్ పాఠశాల డైరెక్టర్లు ఎం.పి. శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, పాఠశాలప్రధానోపాధ్యాయులు జి.లావణ్య, ప్రముఖ దంత వైద్య నిపుణులుగా పేరుగాంచి డా.కె.అరుణ, ఈ డెంటల్ క ఆ్యంప్ పాల్గొని పిల్లలకు దంత సంరక్షన నియమాలకు, సూచనలను, సలహాలను ఇవ్వడంతోపాటు పిల్లలకు టూత్ పేస్ట్, టూత్‌బ్రష్‌లను అందించారు. పై విధంగా పాఠశాల యాజమాన్యం డెంటల్ క్యాంప్ నిర్వహించి నందుకు, పిల్లలకు విద్యతోపాటు వారి ఆరోగ్యము, పట్ట శ్రద్ధ చూపుతున్నందుకు పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం పట్ల తమ సంతోషాన్ని వ్యక్త పరిచారు.

ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల ఎన్‌సిసి క్యాడెట్‌లు, అధికారులు, ఎం.మురళీ, ఎం.జయనుబేగం, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఈవెంట్‌కు హాజరైనందుకు గౌరవం పొందారు. జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, ఎన్‌సిసి యొక్క అంకితభావం, సేవలను ఆయన అభినందించారు. క్యాడెట్లు, కమ్యునిటీకి అందించే విలువైన అవకాశాలను హైలెట్ చేస్తూ, ఈ గుర్తింపు కోసం ఎన్‌సిసి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి 20వ తేది వరకు గ్రంథాలయ వారోత్సవాలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

ఈ నెల 14 నుంచి 20వ తేది వరకు ఉమ్మడి అనంతపుం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ అధ్యక్షతన అనంతపురం, పుట్టపర్తి జిల్లాలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు 14 నుంచి 20 వరకు జిల్లా గ్రంథాలయం, ఉమ్మడి జిల్లాలో ఉన్న శాఖ గ్రంథాలయాలలో ఘనంగా నిర్వహించారు. అక్షర సమాజం పుట్టిన నాటి నుంచి గ్రంథాలు

పురోగతి మెరుగుపరుచాలి - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి, నవంబర్ 13, ప్రభాతవార్త

పురోగతిని మెరుగుపరచి లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో, డ్వామా , పంచాయ తీరాజ్ శాఖ ఎస్ఇ ఈ, డిఇలు, ఏఈఓలు, డ్వామా ఏపీడిలతో, పట్టు పరిశ్రమ, పశుసంవర్ధక శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి విజయేంద్రప్రసాద్, పంచా యతీరాజ్ శాఖ ఎస్సీ ఈ మురళీకృష్ణ, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మావతి, పశుసంవర్ధక శాఖ జెడి శుభ దాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డీఈలు క్షేత్రస్థాయిలో తిరిగి అభివృద్ధి పనులు సంబంధించిన పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. పుట్టపర్తి, మడకశిర క్లస్టర్లు పంచాయతీరాజ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. పుట్టపర్తి, ఆమడగూరు, నల్లమాడ మండలాల్లో వెండర్ ఖరారు పనుల పురోగతి శూన్యమని, వివిధ పనులు అమలు చేయడంలో నియోజకవర్గా లలో గ్రౌండింగ మడకశిర, పుట్టపర్తి డివిజన్ చాలా వెనకబడి ఉన్నాయని, వాటిని పురోగతిలో తీసుకొని రావాలని ఇంజనీర్ల హెచ్చరిం చారు. పనుల పురోగతిని ఆడిట్ చేయండి. సిసి రోడ్ యొక్క పని నాణ్యత ఉండాలని, నాణ్యత లేని రోడ్లు నిర్మించినట్లు తన దృష్టికి వస్తే సంబంధిత ఎఇ నుంచి తిరిగి రికవరీ చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గాల వారీగా పి ఆర్ పనులు పురోగతిలో ఉండాలని తెలిపారు. బిటి రోడ్లు మొత్తం 21 కి.మీ పనులు మంజూరవగా, 0.5 కి.మీ మాత్రమే పూర్తయ్యాయని, మంజూరైన పనులన్నీ పూర్తి చేయాలన్నారు. కాంపౌండ్ వాల్స్ పరిగి, గోరంట్ల, చిలమత్తూరు మండలాల పనుల పురోగతి శూన్యం. మీ డివిజన్ స్థాయి అన్ని పిఆర్ పనులకు అన్ని డిఇలే బాధ్యులన్నారు. ఎన్ఆర్ఇ జిఎస్ యొక్క లేబర్ పనులు, హిం దూపూర్ లేబర్ బడ్జెట్ పని పురోగతి సున్నా ఉన్నది.లేబర్ బడ్జెట్ పనులను సాధించడానికి అన్ని తిశిదీలు. ఎంతో కృషి చేయాలని ఆదేశించారు తలు పుల, కనగాని పల్లి, సీకే పల్లి మండలాల్లో లేబర్ బడ్జెట్ పనులను సవరిం చాలని పీడీ డ్వామాకు ఆదేశాలు జారీ చేశారు. ధర్మవరం, హిందూ పురం మండలాల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో నిర్దేశించిన లక్ష్యా లను అధిగమించాలని అధికారులను ఆదేశించారు.బ్లాక్ ప్లాంటేషన్, హార్టికల్చర్ ప్లాంటేషన్ పెండింగ్ పనులను పూర్తి చేయాలని పీడీకి సూచనలు చేశా రు.ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం అనుమ తులు మంజూరు చేసింది. మొక్కలు నాటేందుకు కూలీల ద్వారా రైతుల పొలాల్లో పనులు చేయించాలని తెలిపారు. మినీ గోకులాల పనులకు జిల్లాకు 1325 పనులను లక్ష్యంగా ఇవ్వడం జరిగింది.1045 పనులను పరిపాలన మంజూరు చేయడం జరిగింది. ప్రస్తుతం 275 పనులు పురోగతి లో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

హాజరైన సంబంధిత శాఖల అధికారులు

జుపతిష్టాత్మకంగా సంతోష్ ట్రోఫీని నిర్వహించాలి
- జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 13 ప్రభాతవార్త

నగరంలోని ఆర్డీటి స్పోర్ట్స్ విలేజ్‌లో నిర్వహించే సంతోష్ ట్రోఫీని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టోంట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సంతోష్ ట్రోఫీపై ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్, ఆర్డీటి, వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం నగరంలో మొదటి సారి నిర్వహించే సంతోష్ ట్రోఫీ కోసం జిల్లా యంత్రా ంగం తరుపున అన్ని రకాల సహకారం అందించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో నవంబర్ 15 నుండి 19 వరకు నిర్వహించే సంతోష్ ట్రోఫీ టోర్నమె ంట్‌లో తమిళనాడు, కర్ణాటక, అండమాన్, నికోబార్, ఆంధ్రప్రదేశ్ మధ్య పోటీలో క్రీడాకారులు పాల్గొంటారన్నారు.

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

ప్రశ్నించే హక్కును కాలరాస్తున్న కూటమి ప్రభుత్వం
- నగర మేయర్ మహమ్మద్‌వసీం

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 13 ప్రభాతవార్త

దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రాజ్యాంగం ద్వారా కల్పించిన ప్రశ్నించే హక్కును కూటమి ప్రభుత్వం కాలరాస్తోందని నగర మేయర్ మహమ్మద్‌వసీం విమర్శించారు. నగరపాలక కార్యాలయంలోని మేయర్ చాంబర్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో టిడిపి, బిజెపి, జనసేన నేతలతో పాటు ఆ పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి అధికారంలోకి రాగానే సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తామని మాటలు చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు. 150 రోజుల కూటమి పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రోజుకొక డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు.

ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తే సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ఎన్ని కేసులు పెట్టినా తమ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ఇచ్చిన భరోసా ధైర్యంతో కూటమి నేతల అక్రమాలను వైసిపి సోషల్ మీడియా కార్యకర్తలు ప్రశ్నిస్తూనే వుంటారన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడిడన ఏ విధంగా అమలు చేశారో నేడుకూటమి నేతలు హామీ లను అమలు చేయకుండా ప్రశ్నించిన వారిపై ఏ విధంగా అక్రమ కేసులు నమోదు చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారని సరైన సమయంలో కూటమి నేతల కు బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఆర్డీటి స్పోర్ట్స్ విలేజ్‌కు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని అవసరమైన సిబ్బందిని నియమించాలన్నారు. ఫుట్‌బాల్ మ్యాచ్‌ల నేపథ్యంలో మెడికల్ అరేంజ్‌మెంట్ చేయాలని, అంబులెన్స్‌లను సిద్ధంగా వుంచాలని అవసరమే న మందులు, ఒఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో వుంచాలని, డాక్టర్ల ను, పిహెచ్‌సి సిబ్బందిని నియ మించాలని సూచించారు. ట్రాఫిక్ క్లియరెన్స్ ఏర్పా ట్లు జాగ్రత్తగా చేయాలన్నారు. సెక్యూ రిటీ ప్లాన్ పరిశీలించాలని డిఎస్‌పి ఆదే శించారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రా నిక్ మీడియాలో ఎక్కువ సంఖ్యలో ప్రసారమ య్యే విధంగా చూడాలన్నారు. అత్యవసర వైద్యసే వల కొరకు కిమ్స్ సవేరా, ట్రాఫిక్ క్లియరెన్స్ వుండేలా చూడాలన్నారు. ప్రేక్షకులకు సరిపడా తాగునీటిని సరఫరా చేసేలా చూడాల న్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డేనియల్ ప్రదీప్, డిఎన్‌డిఒ షఫి, రాప్తాడు, అనంతపురం తహశీల్దార్లు, అనంతపురం డిఎస్‌పిడిఎంహెచ్, ఆర్‌డబ్ల్యుఎస్, డిఇఒ, మున్సిపల్ కమీషనర్, డిఎస్‌డిఒ, ఆర్‌అండ్‌బి, ఐఎస్‌పిఆర్ ఎస్కేయూ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నగర మేయర్ మహమ్మద్‌వసీం

104 ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
- సిఐటియు జిల్లాప్రధాన కార్యదర్శి సోమగట్ట నాగేంద్రకుమార్ డిమాండ్

అనంతపురం, నవంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా 104 ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని నేడు బుధవారం అనంతపురం జిల్లా పరిషత్ హాల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఏపి 104 మొబైల్ మెడికల్ యూనియన్ జిల్లాక మిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.

సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సోమగుట్ట నాగేంద్రకుమార్, జిల్లా అధ్యక్షులు ఎం.నాగమణి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవ చేస్తూ 104 ఎంఎంయు ఎంప్లాయిస్ గత 16 సంవత్స రాలన ఉంచి వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సేవలు అందిస్తున్నారు. కోవిడ్ సమయంలోను ఎన్నో భయంకరమైన తుఫాను సమయంలోను ఇలాంటి అనేక ఎమర్జెన్సీలోనూ భయపడకుండా విశ్రమించకుండా పని చేస్తూ ప్రభుత్వాలకు మంచి పేరు తీసుకొస్తున్నామన్నారు. ఇలాంటి సేవలు అందిస్తు న్న ఉద్యోగులను రైతు ఉద్యోగులుగా గుర్తించకపోవడం దుర్మార్గమన్నారు. కూటమి ప్రభుత్వం మా బాధను అర్థం చేసుకుని నిత్యావసరాలు ధరలు దృష్టిలో ఉంచుకుని జీఓ నెంబర్ 7 ప్రకారం మాకు వేతనాలు ఇప్పించాలి అని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు ఎం.నాగమణి, నాగేంద్రకుమార్, సుబ్రహ్మణ్యం, సురేష్, కిషోర్, మహబూబ్‌పీరా, షబానా తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న 104 సిబ్బంది

సహకార వారోత్సవాల గోడపత్రికలు ఆవిష్కరణ

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

సహకార శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి నిర్వహించబోయే సహకార వారోత్సవాల గోడపత్రికలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. వికసిత భారత నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర ఎంతో వుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని సహకార సంఘాల్లో సహకార వారోత్సవాలను నిర్వహించాలని జిల్లా సహకార అధికారి అరుణకుమారి సూచించారు. ఈ కార్యక్రమంలో సహకారశాఖ డివిజనల్ సహకార అధికారి ప్రభాకర్‌రెడ్డి, సహకార విద్య అధికారి మురళీమోహన్, తదితరులు పాల్గొన్నారు.

జీవన వికాసానికి, సామాజిక పురోగతికి సోపానాలుగా మానవ పరిణామాన్ని అవిష్కరిస్తుంటే ఆ లక్ష్యాలను మరింతగా విస్తరిస్తూ వివేకవంతమైన తరాన్ని రూపొందించటంలో అవిరామ కృషిని కొనసాగిస్తున్నాయి. గ్రంథాలయాలు అందిస్తున్న సేవలను ప్రజలకు తెలియజేయడం, నేటి తరాలను గ్రంథాలయాలకు సన్నిహితం చేయడమే ధ్యేయంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

.ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులుకు అభినందనలు తెలిపిన డా.పిఎం లక్ష్మి ప్రసాద్

అనంతపురం అర్బన్,
నవంబర్ 13 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులును ప్రభుత్వ విప్‌గ